<u>**పత్రికా ప్రకటన**</u>

**తేది.17.02.2018.**

# సెల్‌ఫోన్‌ను దొంగిలించిన పాత నేరస్తుడు అరెస్ట్

***సెల్‌ఫోన్ స్వాధీనం***

ది.17.02.2018వ తేది విజయవాడ సిటీ రైల్వేస్టేషన్ వెస్ట్ బుకింగ్ సమీపంలో అనుమానాస్పదంగా తచ్చాడుతున్న ఒక వ్యక్తిని గమనించిన సిసిఎస్ పోలీసు వారు అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో నిందితుడు సెల్‌ఫోన్‌ను దొంగిలించినట్లు వెల్లడి కావడంతో అతనిని అరెస్ట్ చేసి సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

విచారణలో... విజయవాడ, గొల్లపాలె గట్టు, ఆర్.సి.ఎమ్ చెర్చికి చెందిన షేక్ నిశార్ అహమద్ అలియాస్ నిశార్ (39) పాతనేరస్తుడు నున్న పోలీస్‌స్టేషన్‌లో దొంగతనం కేసులో అరెస్టు కాబడి జైలుకు వెళ్ళి బెయిలుపై బయటకు వచ్చి ప్రస్తుతం హోటల్‌లో పనిచేస్తూ చెడు వ్యసనాలకు అలవాటు పడి తను సంపాదించిన సంపాదన తన వ్యసనాలకు సరిపోక తేలికగా డబ్బులు సంపాదించాలని మరల తన పాతనేర ప్రవృత్తిని మానక చిన్న చిన్న దొంగతనాలు చేయుట ప్రారంభించినాడు. ఈ క్రమంలో సుమారు నెల రోజుల క్రిందట విజయవాడ సిటీ బస్సు స్టాండ్‌లో జనరద్దీగా ఉన్న ప్రాంతంలో 25 సం॥ వయస్సుగల ఒక వ్యక్తి జేబులోంచి **శాంసంగ్** సెల్‌ఫోన్‌ను దొంగిలించి అక్కడ నుండి పారిపోవడం జరిగింది..

ఈ క్రమంలో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం సి.సి.ఎస్ పోలీసు వారికి పంపగా సి.సి.ఎస్ పోలీసు వారు, విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి, అధునాతనమైన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నిందితుడిని గుర్తించడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.17.02.18న విజయవాడ సిటీ రైల్వేస్టేషన్ వెస్ట్ బుకింగ్ సమీపంలో అనుమానాస్పదంగా తచ్చాడుతున్న ఒక వ్యక్తిని గుర్తించి అరెస్ట్ చేసి, అతని వద్దనుండి **శాంసంగ్** సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

--xx--